నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నిర్మల్

బుధవారం 22 నవంబర్ 2023 | WEDNESDAY, NOVEMBER 22, 2023 | NIRMAL | పేజీలు PAGES : 8

## మోటర్ డబ్బులు కాంగ్రెసోళ్లు ఇస్తరా?



టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి వ్యవసాయం గురించి ఏం తెలుసని మాట్లాడుతున్నడు. మూడు గంటలే సరిపోతదని అంటున్నడు. ఆయన ఏనాడైనా వ్యవసాయం చేసిండా. క్షేత్రస్థాయికి వెళ్లి రైతన్నతో మాట్లాడిండా. సేద్యానికి ఎన్ని గంటలు కావాలి. ఎప్పుడెప్పుడు ఇస్తే బాగుంటుంది. అనే విషయాలను రైతులను అడిగితే చెబుతారు. మూడు గంటల కరెంటుతో ఎకరం భూమి కూడా పారదు. ఒకటి కంటే ఎక్కువగా ఉన్న కర్షకులు ఎలా ఎవుసం చేస్తారో ఆయన చెప్పాలి. ఇదే అవగాహన లేదంటే.. 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోమంటడు. మన వద్ద 3,5 హెచ్‌పీ మోటర్లే వాడుతాం. 10 హెచ్‌పీ కావాలంటే లక్ష రూపాలు కావాలి. ఈ డబ్బులు ఎవరిస్తరు. ఆయన ఏమైన ఇస్తడా. మాట్లాడితే అర్థం ఉండాలి. ఇంత పెద్దాయనకే అవగాహన లేదంటే కాంగ్రెస్ దుస్థితి ఎలా ఉందో అర్థమవుతోంది. వాళ్ల పాలనలో ఇప్పటికే ఆగమైనం.. మళ్లీ వస్తే రాష్ట్రమే సర్వనాశనం అవుతది. **- కాలేవార్ రాంబాబు, రైతు, దిలావర్‌పూర్**



# 10 హెచ్‌పీ.. తడికి మోపెడు..


## పెద్ద మోటరుతో రైతులను ఆర్థికంగా దెబ్బ తీసేందుకు కాంగ్రెస్ కుట్ర

- అన్నదాతలపై పంపు సెట్లు, పైపులు, వైర్లు, స్టార్టర్లు, మెకానిక్‌లు, కూలీల భారం
- ట్రాన్స్‌ఫార్మర్లపై అదనపు భారం పడి కాలిపోయే అవకాశం
- మూడు గంటల కరెంటుతో బతుకులు ఆగమవుతాయని ఆగ్రహం


**కాంగ్రెస్‌కు ఓటేస్తే ఏమైతది..** వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంటు పోయి మూడు గంటల విద్యుత్ వస్తది. ఈ మూడు గంటల కరెంటుతో ఒక్క మడి కూడా పారదు. ఫలితంగా పంటలు ఎండి, భూములు నెర్రలువారి దిగుబడులు తగ్గుతయ్. పెట్టిన పెట్టుబడి కూడా రాక రైతులు కాడి వదిలేసే పరిస్థితులు వస్తాయి. మన వద్ద సాధారణంగా 3,5 హెచ్‌పీ మోటర్ వాడుతం. కాంగ్రెసోళ్లు 10 హెచ్‌పీ వాడాలని చెబుతున్నరు. ఈ పెద్ద మోటర్ కొనాలంటే మోటర్, పంపు సెట్లు, పైపులు, వైర్లు, స్టార్టర్లు, మెకానిక్‌లు, కూలీలకు కలిపి రూ.ఒక లక్షకుపైగా డబ్బులు అవుతాయి. ఈ డబ్బులు ఎవరిస్తరు. కాంగ్రెసోళ్లు చెప్పడం తప్పా ఇవ్వరు. మరీ రైతన్నలే భరించాలి. వీటిని కొనాలంటే అప్పులు చేయాలి. లేకపోతే భూములు అమ్ముకోవాలి. పాత మోటర్లను తుక్కు కిందికే అమ్మాలి. ఇంకా.. పంట నష్టం వస్తది. పెద్ద మోటర్లతో అదనపు భారం పడి తడిసి మోపెడు అవుతది. దీనికితోడు ట్రాన్స్‌ఫార్మర్ల మీద లోడు పడి కాలిపోయే దుస్థితి ఉంది. వీటన్నింటికంటే కాంగ్రెస్‌కు అవకాశం ఇవ్వకుంటే సరిపోతుందని రైతన్నలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

*- నిర్మల్, నవంబర్ 21 (నమస్తే తెలంగాణ)*

.. మధ్యపేజీలో



## ధరణిని కాదు.. కాంగ్రెస్‌నే రద్దు చేయాలి..



లక్ష్మణచాంద, నవంబర్ 21 : రైతులకు ప్రయోజనం చేకూరుస్తున్న ధరణిని ఎందుకు రద్దు చేయాలో కాంగ్రెసోళ్లు సమాధానం చెప్పాలి. దీని స్థానంలో భూమాతను తెస్తమన్న కాంగ్రెస్‌నే రద్దు చేస్తే మంచిదనిపిస్తున్నది. పనికిమాలిన వీఆర్వో వ్యవస్థను తిరిగి తెస్తామనడంలో వారి ఆంతర్యం ఏమిటీ? దళారీ దందాను ప్రోత్సహించడానికేనా ఎత్తేస్తామంటున్నరు. లంచగొండి వ్యవస్థను తేవడానికేనా కల్లబొల్లి మాటలు చెబుతున్నరు. ఇందిరమ్మ రాజ్యం అంటే దోచుకోవడమే కదా.. పదకొండు సార్లు మీ పాలన చూసినం. మళ్లీ మీకు ఓట్లు ఎట్ల వేస్తమనుకుంటున్నరు. రైతన్నలు మీరు చెప్పే అసత్య ప్రచారాలు నమ్మరు. ధరణిని తీసేస్తామన్న మీకు ఓటుతో బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నరు.

**- మార్కండి సుధాకర్, తిర్‌పెల్లి, లక్ష్మణచాంద మండలం.**

# ధరణి పోతే అరిగోసే..

## 'హస్తం' నేతల ప్రకటనపై అన్నదాతల్లో ఆందోళన

.. మధ్యపేజీలో

**''దశాబ్దాల భూ సమస్యలకు** పరిష్కారం చూపుతున్న ధరణిపై కాంగ్రెస్ అక్కసు వెళ్లగక్కుతున్నది. పైసా ఖర్చులేకుండా సులభంగా.. వేగంగా.. పారదర్శకంగా రిజిస్ట్రేషన్‌లు సాగుతుంటే ఓర్వలేక పోతున్నది. అధికారంలోకి రాంగనే ఆ పోర్టల్‌ను ఎత్తేస్తమని చెబుతున్నది. గదే జరిగితే పటేల్, పట్వారీ వ్యవస్థకు మళ్లా బీజం పడుతది. దోపిడీ మొదలైతది. పైరవీకారులు, లంచావతారులు పుట్టుకొస్తరు. కాసులిస్తే భూ రికార్డులు సైతం తారుమారు చేస్తరు. మళ్లా కొట్లాటలు మొదలైతయి. ఆఫీసులు, కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తది.'' అని రైతులు మండిపడుతున్నారు. హస్తం నేతల రోజుకో ప్రకటనపై వారంతా ఆందోళన చెందుతున్నారు. కాంగ్రెస్‌ను నమ్మితే నట్టేట మునగడం ఖాయమని, రైతుపక్షపాతి అయిన బీఆర్‌ఎస్‌కే అండగా నిలుస్తామని తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

*- నిర్మల్, నవంబర్ 21 (నమస్తే తెలంగాణ)*

- కౌలుదారు కాలంతో తిప్పలు తప్పవంటూ ఆగ్రహం
- మళ్లీ పటేల్, పట్వారీ వ్యవస్థకు భీజం పడుతుందని మండిపాటు
- ఆఫీసులు, కోర్టుల చుట్టూ తిరిగే దుస్థితి వస్తుందని ఆవేదన
- కాంగ్రెస్‌ను నమ్మితే నట్టేట ముంచుడు ఖాయమంటున్న భూమి పుత్రులు

# ఐటీ దాడుల కలకలం



తాండూర్ మహేశ్వరి జిన్నింగ్ మిల్‌లో సోదాలు చేస్తున్న ఐటీ అధికారులు

- మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల్లో సోదాలు
- ఏకకాలంలో పలుచోట్ల దాడులు చేసిన అధికారులు
- అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో లావాదేవీలపై ఆరా
- పూర్తి వివరాలు వెల్లడిస్తామని అధికారుల ప్రకటన

..2లో

# ప్రచార కోలాహలం

- క్యాంపెయిన్‌లో దూసుకుపోతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థులు
- బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మోసాలను ఎండగడుతూ ప్రచారం
- జయహో బీఆర్‌ఎస్ నినాదాలతో హోరెత్తుతున్న పల్లెలు

.. లోపలి పేజీల్లో



దిలావర్‌పూర్ : గుండంపల్లి ప్రజలకు అభివాదం చేస్తున్న నిర్మల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి



కుభీర్ : ముథోల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి విఠల్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్న కాంగ్రెస్ నాయకులు



ఉట్నూర్ : ప్రచారం చేస్తున్న ఖానాపూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్